ఆచార్య యస్. శ్రీనివాస్ కుమార్, ఉపకులపతి గారి సౌజన్యంతో

# అనంత
# జే.యన్.టి.యు.గీతం

రచన : "జనప్రియకవి" ఏలూరు యంగన్న, అనంతపురం

గానం : పద్మశ్రీ డా॥ యస్.పి. బాల సుబ్రహ్మణ్యం, సంగీతం : శ్రీ మాధవపెద్ది సురేష్,

రెక్టారు : ఆచార్య కె. ప్రహ్లాదరావు, రిజిస్ట్రారు : ఎస్. క్రిష్ణయ్య

సమన్వయం: ఆచార్య యం.యల్.యస్. దేవకుమార్, ఆచార్య పి.ఆర్.భానుమూర్తి, శ్రీ టి. రాజగోపాల్

---

పల్లవి : జయజయహే! జయ జయహే!! విజ్ఞాన కాంతిపుంజమా!
జయజయహే! జయ జయహే!! విజ్ఞాన కాంతిపుంజమా!
జవహరులాలు నెహ్రూ - స్మారక వరతేజమా!
సాంకేతికశాస్త్ర విశ్వ - విద్యాలయరాజమా!
భవ్యసీమలో వెలసిన - అక్షర కల్పభూజమా!
జయజయహే! జయజయహే!!
జై అనంత జే.యన్.టి.యు ॥జయ॥

1 చరణం : స్వాతంత్ర్యానికి పూర్వమె మేజర్ 'మ్యాల్లీ'
స్థాపించిన కళాశాల దినదినము వర్ధిల్లి
అఖిలాంధ్రదేశమందె ఆదియై విలసిల్లి ॥అఖిలా॥
అభ్యుదయ వికాసశ్రీ విశ్వమెల్ల విస్తరిల్లి
మేధావులనందించే
మేలిమి విద్దెల తల్లి! ॥జయ॥ 2

2 చరణం: శేషాచల గిరుల సిరుల చెలువారు చిత్తూరు
ఆంధ్రుల తొలిరాజధాని నగరమైన కర్నూలు ॥శేషాచల॥
విలువైన ఖనిజాల నెలవైన కడప గడప
రోదసి కేంద్రం శ్రీహరికోటగల నెల్లూరు ॥రోదసి॥
లేపాక్షి కళకనంత
జిల్లాల పెన్నిధి! ॥జయ॥ 2

3 చరణం: నవోన్మేషమౌ బోధన - యువత భవితకాలంబన!
అధునాతన పరిశోధనల ఆవిష్కరణల కల్పన!
నిస్తుల క్రీడల సాధన! - నీతిసూత్రముల ప్రేరణ!
నిర్మల సేవాచరణ!- నిరుపమానమై జగాన
విజేతలను సృష్టించి
విశిష్టతను చాటు జనని!
జయజయహే! జయజయహే!

ముక్తాయింపు : దేశప్రగతి దివ్యశక్తి ప్రదాయినీ!
జవహరులాలు నెహ్రూ - సాంకేతికశాస్త్ర విశ్వవిద్యాలయ వాణీ
జయజయహే!! జయజయహే!!
జై అనంత జే.యన్.టి.యు... జై అనంత జే.యన్.టి.యు!